క్లుప్తంగా

ఘనంగా ఫెలోషిప్ క్రిస్మస్ వేడుకలు

కడియం: స్థానిక రెవరెండ్ డీఎల్ మోడీ మందిరంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఐక్య క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఫెలోషిప్ సెక్రటరీ సీహెచ్ రత్నదీప్ అధ్యక్షత వహించగా, ప్రెసిడెంట్ ఎం.కరుణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పరంజ్యోతి, వైస్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, రాజమండ్రి రూరల్ రీజనల్ జాయింట్ సెక్రటరీ జయశీల్, రత్నరాజు, బూలా రాజ్‌కుమార్, బిషప్ రెయిన్‌హార్ట్, బిషప్ సాలోమోను, జిల్లా ఉపాధ్యక్షులు వీఎస్‌సీ ప్రసాద్ ప్రసంగించారు.

భక్తిశ్రద్ధలతో మహారుద్రాభిషేకం



పూజలు నిర్వహిస్తున్న దేవస్థానం చైర్మన్ దీపు తదితరులు

సీటీఆర్ఐ: గోదావరి గట్టున గల ఉమా మార్కండేయేశ్వర స్వామివారికి మంగళవారం మహారుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. కార్తీక అమావాస్య కావడంతో స్వామివారికి అభిషేకాలు, విశేష అలంకరణలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు పెద్దింటి నీలకంఠశర్మ, ఆలయ చైర్మన్ ఇన్నమూరి దీపు, ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు.

అగస్త్యేశ్వరస్వామికి అన్నాభిషేకం



స్వామికి అన్నాభిషేకం చేసిన అర్చకులు

ధవళేశ్వరం: స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం అన్నాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నాభిషేకం కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అనంతరం భారీ అన్నసమారాధన జరిపారు. వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్, రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, వైఎస్సార్ సీపీ కేంద్రపాలక మండలి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి తదితరులు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా లక్ష బిల్వార్చన



రాజమహేంద్రవరం రూరల్: మండలంలోని కాతేరు శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా లక్ష బిల్వార్చన నిర్వహించారు. అర్చకుడు వాసు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

కంబాలచెరువు: స్థానిక కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థినులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవ కుమారి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే కెరీర్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. చక్కటి ప్రణాళికతో ముందుకు వెళ్లి, అనుకున్న గమ్యాన్ని చేరుకోవాలన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఇన్‌స్ట్రక్టర్లు పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో జేకేసీ కెరీర్ గైడెన్స్, స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, సభ్యులు వి.సూరిబాబు, ఎం.వీర్రాజు, కె.చిన్నిబాబు, ఎన్.మౌనిక మహ్మద్, బి.భువనేశ్వరి, అధ్యాపకులు పీఎస్ఎస్ఎన్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

కడియం: తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టీడీపీ, జనసేన నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం కడియం ఆవలో పర్యటించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు వెలుగుబంటి రఘురామ్, చిరుకూరి నాగేశ్వరరావు, నాగరాజు, కృపారావు, అయ్యప్ప పాల్గొన్నారు.

బీజేపీతోనే సామాజిక న్యాయం

రాజమహేంద్రవరం సిటీ: బీజేపీతోనే దేశంలో సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో అది నిరూపితమైందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలలో బీజేపీ మూడుచోట్ల విజయం సాధించిందన్నారు. ఇద్దరు ఓబీసీ, ఒకరు గిరిజన సామాజిక వర్గం నుంచి ముఖ్యమంత్రులుగా నియమితులయ్యారన్నారు.

క్రీడాపోటీలతో కళాశాలకు కొత్తకళ

- కబడ్డీ, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్ కోర్టుల ఏర్పాటు
- స్పోర్ట్స్‌మీట్‌లో జీఎంఆర్ విద్యార్థుల ప్రతిభ



గేమ్స్‌మీట్‌లో పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ నాగేశ్వరరావు

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులోని జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో 26వ ఇంటర్ పాలిటెక్నిక్ రీజినల్ స్పోర్ట్స్అండ్ గేమ్స్ మీట్ విజయవంతంగా నిర్వహించారు. దీంతో ఆ కళాశాలకు కొత్త కళ వచ్చింది. ముఖ్యంగా క్రీడామైదానం రూపురేఖలు మారిపోయాయి. గతంలో కేవలం స్థానిక యువకులు క్రికెట్ మ్యాచ్‌లు ఆడేవారు. ప్రజలు వాకింగ్ చేసేవారు. అయితే జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలకు గత నెల సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ చదలవాడ నాగరాణి వచ్చారు. క్రీడా మైదానం అభివృద్ధితో పాటు పలు అభివృద్ధి పనులకు రూ.7 లక్షలు మంజూరు చేశారు. దీంతో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దడంతో పాటు, 26వ ఇంటర్ పాలిటెక్నిక్ రీజినల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌మీట్ నిర్వహణకు వేదికగా ఎంపిక చేశారు. జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వి.నాగేశ్వరరావు నేతృత్వంలో క్రీడా మైదానంలో కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్, వాలీ బాల్ కోర్టులను రెండుచొప్పున సిద్ధం చేశారు. కళాశాలలో అంతర్గత రోడ్లు ఏర్పాటుచేశారు. ఈ కోర్టులలో రీజనల్ స్పోర్ట్స్‌మీట్ విజయవంతంగా నిర్వహించారు.

స్పోర్ట్స్‌మీట్‌లో రాణించిన జీఎంఆర్ విద్యార్థులు

ఇంటర్ పాలిటెక్నిక్ రీజినల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో బొమ్మూరు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రాణించి పలు పతకాలు సాధించారు. రాపాక ప్రదీప్ కుమార్ జావెలిన్‌త్రోలో గోల్డ్, డిస్కస్ త్రోలో బ్రాంజ్, బెదర హరీష్ ట్రిపుల్ జంప్‌లో సిల్వర్, గుడల దిలీప్‌కుమార్ 200 మీటర్లలో సిల్వర్, 400 మీటర్లలో బ్రాంజ్, జి.శివ లాంగ్ జంప్‌లో బ్రాంజ్, కె.చరణ్ కుమార్, పినిపిల్లి మోహన్‌కృష్ణ మురారి, జి.దిలీప్ కుమార్, జి.శివ 4ఇన్‌టు100 మీటర్ల పరుగుపందెంలో సిల్వర్ పతకాలు సాధించారు. ఆ విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన అథ్లెటిక్ కోచ్ ఎల్.వెంకటరమణను ప్రిన్సిపాల్ వి.నాగేశ్వరరావు, పీడీ, వివి .ధవిభాగాల హెడ్‌లు, లెక్చరర్లు అభినందించారు.



జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్మించిన వాలీబాల్ కోర్టు



బాల్ బ్యాడ్మింటన్ కోర్టు

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

కంబాలచెరువు: స్థానిక విక్రమ్ హాల్లో మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 28వ జిల్లా మహాసభ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ జీవో నంబర్ 77ను రద్దు చేసి, పీజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలన్నారు. అనంతరం నూతన జిల్లా కమిటీ 13 మంది ప్రతినిధులు ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వై.భాస్కర్, కార్యదర్శిగా ఎస్.రాజా, జిల్లా సహాయ కార్యదర్శిగా ఎం.జోసెఫ్, జిల్లా ఉపాధ్యక్షులుగా వి.రాంబాబు, కె.జ్యోతి, సభ్యులుగా మువిల, మరియ, మహేష్, సురేష్, కనక, క్రాంతి, దుర్గ, వాసును ఎన్నుకున్నారు.

వైఎస్సార్ బీమా అందజేత



బీమా సొమ్ము అందజేస్తున్న లంక ప్రసాద్

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక 39వ డివిజన్ 67వ సచివాలయం పరిధిలోని కృష్ణానగర్‌లో బత్తిన వీర వెంకట శ్రీనివాస్ (వడ్రంగి మేస్త్రి) ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. వైఎస్సార్ బీమా ద్వారా మంగళవారం ఆయన కుటుంబానికి తక్షణ సహాయంగా రూ. పదివేలు అందించారు. వైఎస్సార్ సీపీ 39వ డివిజన్ ఇన్‌చార్జి లంక ప్రసాద్ మాట్లాడుతూ శ్రీనివాస్‌కు రూ.లక్ష బీమా మంజూరైందని, తక్షణ సహాయంగా ఆయన భార్య సరోజకు రూ.పదివేలు అందించామన్నారు మిగిలిన రూ.90 వేలు ఆమె బ్యాంక్ ఖాతాకు ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. వెల్ఫేర్ సెక్రటరీ ప్రవీణ్, వలంటీర్ పి.డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

- ఎంపీ భరత్ రామ్
- ఉత్సాహంగా వనసమారాధన



ఎంపీ భరత్‌రామ్‌ను సత్కరిస్తున్న సంఘ నాయకులు

రాజమహేంద్రవరం రూరల్: రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణుల ఉన్నతికి, ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్‌విప్, ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న చెరుకూరి వీర్రాజు గారి తోటలో ది రాజమండ్రి నగర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక వనసమారాధన, సంఘం 79వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ దేవస్థానాల పాలకమండలి సభ్యులలో ఒకర్ని కచ్చితంగా నాయీబ్రాహ్మణులను నియమించాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు. నగరంలో అన్ని ఆలయ కమిటీలలో ఆ మేరకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఇటీవల జరిగిన ఇన్నీసుపేట కోపరేటివ్ బ్యాంక్ పాలకవర్గంలో కూడా సత్యనారాయణకు డైరెక్టర్‌గా అవకాశం వచ్చిందన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా నాయీ బ్రాహ్మణులు చైతన్యవంతులు కావాలన్నారు. ఏపీ నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తొండమల్ల పుల్లయ్య మాట్లాడుతూ మనమంతా ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి మెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. సంఘం గౌరవాధ్యక్షులు అలజంగి దేముడు, పెండ్యాల నాగేశ్వరరావు, నగర అధ్యక్షుడు కందికొండ అనంతరావు, కార్యదర్శి తాడి దుర్గాప్రసాద్, కోశాధికారి ముక్కాల సందీప్, ఉపాధ్యక్షులు పెండ్యాల నవీన్ కుమార్, రాజాన సత్తిరాజు, జాయింట్ సెక్రటరీ కరాసు శ్రీనివాస్ పర్యవేక్షణలో వనసమారాధన నిర్వహించారు.

మానవ హక్కులపై న్యాయవిజ్ఞాన సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి ప్రత్యూష కుమారి

కంబాలచెరువు: లాలాచెరువు సమీపంలోని చేంజెస్ ఎన్‌జీఓ కార్యాలయం వద్ద జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రత్యూష కుమారి మంగళవారం ట్రాన్స్‌జెండర్లు, సెక్స్‌వర్కర్లకు మానవ హక్కులపై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన ఉండాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకాల లబ్ధిని పొందాలన్నారు. ఎలాంటి న్యాయ సమస్యలు, సందేహాలు ఉన్నా జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. సెక్స్ వర్కర్లు, హెచ్ఐవీ సోకిన వ్యక్తుల విషయంలో దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు వెలువరించిన ప్రముఖ తీర్పుల ద్వారా ఇచ్చిన ఆదేశాలను, హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ చట్టం 2017పై అవగాహన కల్పించారు. సదస్సులో డాక్టర్ ఎస్.వసుంధర, ఏఆర్‌టీ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యూటీ కిరణ్, రాజమహేంద్రవరం దిశా పోలీస్ స్టేషన్ సీఐ రమణమ్మ, చేంజెస్ ఎన్‌జీవో కార్యదర్శి జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా

- బరియల్ గ్రౌండ్‌కు ఆరెకరాల మంజూరు
- క్రిస్మస్ వేడుకల్లో ఎంపీ భరత్ రామ్



క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ఎంపీ భరత్ రామ్ తదితరులు

సీటీఆర్ఐ: క్రైస్తవులకు తానిచ్చిన మాటను నిలబెట్టుకున్నానని, బొమ్మూరు కలెక్టరేట్ సమీపంలో విలువైన ఆరెకరాల స్థలాన్ని శ్మశాన వాటిక కోసం ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించానని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. స్థానిక రాజేంద్రనగర్‌లో మంగళవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కాతేరులో క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్ ఇచ్చినా.. వరదలు, వర్షాలు వచ్చినప్పుడు మునిగిపోవడం, సమాధులు కొట్టుకుపోవడానికి క్రైస్తవ సంఘాలు తన దృష్టికి తీసుకువచ్చాయన్నారు. వెంటనే సీఎం జగన్, కలెక్టర్‌కు ఈ సమస్యను వివరించగా, ఎంతో సానుకూలంగా స్పందించి రూ.కోట్ల విలువైన భూమిని అప్పగించారన్నారు. అనంతరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ శాంతి, ఐక్యతను కోరుతూ నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాస్టర్ శామ్సన్ రాజు, వైఎస్సార్ సీపీ అర్బన్ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు నక్కా శ్రీనగేష్, ఎన్వీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొమ్మూరులో అగ్నిప్రమాదం

- సర్వం కోల్పోయిన బాధితులు
- అండగా నిలిచిన చందన, గొందేశి



కాలిపోతున్న ఇల్లు



బాధితులకు బియ్యం, ఇతర వస్తువులు అందజేస్తున్న చందన నాగేశ్వర్

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులోని రాఘవేంద్రనగర్ కాలనీలో సోమవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ఒక కుటుంబం సర్వం కోల్పోయింది. కాలనీకి చెందిన వాసంశెట్టి విజయలక్ష్మి కుటుంబం కిరాణాషాపు, హోటల్ నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. విజయలక్ష్మి కుటుంబం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బయటకు పరుగులు తీసింది. స్థానికులు మంటలను అదుపు చేసే ప్రయత్నించారు. ఈలోగా అగ్నిమాపక శకటం సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేసింది. అయితే అప్పటికే సర్వం బుగ్గిపాలు కావడంతో కట్టుబట్టలతో ఆకుటుంబం మిగిలింది.

బాధితులకు ఆర్థిక సాయం

వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. వారికి అండగా ఉంటానని భరోసా కల్పించి రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వం అందించిన బియ్యం, ఇతర వస్తువులను వాసంశెట్టి విజయలక్ష్మికి పంపిణీ చేశారు. తహసీల్దార్ పైడి చిన్నారావు, ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను, వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ నాగులపల్లి ఆశ, సచివాలయ కన్వీనర్లు యెనుముల త్యాగరాజు, మత్సేటి శివ, సద్గుణ రామారెడ్డి, ఎలుగొండ లక్ష్మి, కేవీ సుబ్బారెడ్డి, మరదాపు శేఖర్, సోమన శ్రీనివాస్, టీవీ రమణ, కోటిపల్లి రవి, అనిల్ పాల్గొన్నారు.

గొందేశి రూ.20 వేల సాయం

అగ్నిప్రమాద బాధితులను ప్రముఖ న్యాయవాది, గొందేశి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు గొందేశి శ్రీనివాసులు రెడ్డి పరామర్శించారు. బాధితులకు ట్రస్టు తరఫున రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు.

గ్రామీణ డాక్ సేవక్‌ల నిరవధిక సమ్మె



సమ్మె చేస్తున్న గ్రామీణ డాక్ సేవక్‌లు

రాజమహేంద్రవరం సిటీ: గ్రామీణ డాక్ సేవక్‌ల సమస్యలు పరిష్కరించేవరకూ సమ్మెను ఆపేది లేదని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి పి.భూలోకం స్పష్టం చేశారు. పీజేసీఏ దేశవ్యాప్త పిలుపు మేరకు మంగళవారం రాజమహేంద్రవరం డివిజన్ ఆఫీస్ వద్ద కేంద్ర గ్రామీణ డాక్ సేవక్‌లు (గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం) నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా భూలోకం మాట్లాడుతూ జీడీఎస్ కమిటీ సిఫారసు చేసిన విధంగా సీనియర్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు. అశాస్త్రీయమైన, ఆచరణ సాధ్యం కాని టార్గెట్లను డీజీ ఆఫీసులో నిర్ణయించడం ఆపివేయాలని డిమాండ్ చేశారు. జీడీఎస్‌లను డిపార్టుమెంటు ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ వైద్య సదుపాయం కల్పించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షలకు పెంచాలని, 180 రోజుల వరకూ సెలవులు దాచుకుని నగదుగా చేసుకునే సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రతి గడపకూ పథకాలు తెలియజేయాలి



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న అడపా శ్రీహరి

రాజమహేంద్రవరం సిటీ: వైఎస్సార్ సీపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకూ తెలియజేయాలని ఆ పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి అన్నారు. స్థానిక 10వ డివిజన్ పార్టీ ఇన్‌చార్జి ఆరే చిన్ని ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంపీ భరత్‌రామ్, సిటీ కో ఆర్డినేటర్ డాక్టర గూడూరి శ్రీనివాస్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి చర్యలు చేపట్టామన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో పార్టీ విజయకేతనం ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

రాజమహేంద్రవరం రూరల్: క్రీడల్లో రాణిస్తే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏపీజీ అండ్ బీసీ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ అన్నారు. మంగళవారం ఆర్‌జీపీబీసీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న హుకుంపేట యువతకు ఆయన క్రికెట్ కిట్లు అందించారు. వజ్రపు నాగభూషణం, నేతల రాజు, బొప్పన సుబ్బారావు, బండి నాగేశ్వరరావు, పసలపూడి శ్రీనివాస్, కుప్పాల రాంబాబు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

15న వాహనాల వేలం

కంబాలచెరువు: ప్రకాశం నగర్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 15న మోటారు సైకిళ్ల వేలం నిర్వహిస్తున్నట్టు సీఐ పి.ఈశ్వర్ పవన్ కుమార్ తెలిపారు. వేలంలో పాల్గొనేవారు రూ.5 వేలు ధరావతుతో పాటు ఆధార్ జిరాక్స్ సమర్పించాలన్నారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలన



బోర్డును ఆవిష్కరిస్తున్న సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్



కిట్లు పంపిణీ చేస్తున్న జేసీఎస్ కన్వీనర్ తాడాల చక్రవర్తి



బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న మిండి నాగేంద్ర

- సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్
- ఉత్సాహంగా వై ఏపీ నీడ్స్ జగన్

రాజమహేంద్రవరం సిటీ: సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 12వ డివిజన్ శ్యామల నగర్ 28వ సచివాలయం, 47వ డివిజన్ ఇందిర సత్యానగర్ 88వ సచివాలయాల్లో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, క్లస్టర్ అధ్యక్షుడు పెంకే సురేష్, మాజీ కార్పొరేటర్లు చోడిశెట్టి సత్యవేణి, మానే దొరబాబు పాల్గొన్నారు.

కడియం: పేదల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని వైఎస్సార్ సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి అన్నారు. మురమండ సచివాలయం 2 పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చక్రవర్తి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్ అయినవిల్లి రుక్మిణీ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మెల్లిమి మంగా గంగరాజు, పార్టీ నాయకులు గారపాటి బుజ్జిబాబు, పల్లి ప్రసాద్, పాతూరి బులిరాజు, బిళ్లకుర్తి గంగాజలం, కొప్పాక రమణ, పైడిమళ్ల శాంతకుమారి, యర్రా సూర్యనారాయణ, అయినవిల్లి ప్రసాద్, బలుగూరి గోవింద్, వీరక వీర వెంకట సత్యనారాయణ, గొల్లపల్లి సత్యశేఖర్ పాల్గొన్నారు.

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్వరాజ్యనగర్ 44వ వార్డు సచివాలయం పరిధిలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.18.55 లక్షలను లబ్ధిదారులకు అందించామని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మిండి నాగేంద్ర అన్నారు. మంగళవారం సాయంత్రం నగరపాలక సంస్థ పరిధిలోని 17వ డివిజన్ స్వరాజ్యనగర్ 44వ వార్డు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ల జేసీఎస్ ఇన్‌చార్జి కొప్పిసెట్టి ప్రసాద్‌బాబు (రాజమౌళి)తో కలిసి నాగేంద్ర ప్రారంభించారు. మా నమ్మకం నువ్వే జగనన్న బుక్‌లెట్‌ను విడుదల చేశారు. డివిజన్ ఇన్‌చార్జి చీకురిమిల్లి చిన్న, సచివాలయం కన్వీనర్లు రొంపిచర్ల రమేష్, దోనిపాటి రాజేష్, జువ్వల నాగేశ్వరావు, బుల్లెట్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను, వైఎస్సార్ సీపీ జిల్లా దివ్యాంగుల సెల్ అధ్యక్షుడు ముత్యాల పోసికుమార్, కన్నమాంబ ఆలయ చైర్మన్ దుంపా చంద్రారెడ్డి, మాజీ కార్పొరేటర్ నేతల రామచంద్రరావు, షేక్ ఇమామ్, బాబ్జీ రెడ్డి, దమ్ము ప్రసాద్, మెడపాటి కృష్ణారెడ్డి, పడమట కామరాజు, కొల్లేటి వరలక్ష్మి, పండు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం రూరల్: రాష్ట్ర సమగ్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే సాధ్యమని మండల జేసీఎస్ ఇన్‌చార్జి తాటికొండ విష్ణుమూర్తి అన్నారు. కోలమూరు సచివాలయం-1లో మంగళవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని ఆయన, సచివాలయ కన్వీనర్లతో కలసి ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి విజయారెడ్డి, సచివాలయ కన్వీనర్లు అత్తిలి భీమశంకరం, చెరుకూరి సత్యనారాయణ, పిల్లి సూర్యారావు, పార్టీ నాయకులు దారా కృష్ణ, గాబ్రియేల్, షేక్ మౌలాలి, షేక్ చానా, వంకా సీతారాం, అడ్డాల ఆనందరావు, నల్లమిల్లి సుబ్బారావు, వాకపల్లి సుదర్శన్ పాల్గొన్నారు.